# సావిత్రి



**కాలం** పగపట్టిన తాచుపాములా బుసలు కొడుతూ తరుముకు వస్తున్నది. నాగస్వర నాదంతో పాము నాడించ గలంత నైపుణ్యంతో కొందరు తమ కాలాన్ని ఆడించ గలరేమో! కాని, తనకు ఆ మూరా పట్టడమే చేతకానిదని సావిత్రి అభిప్రాయం. కాలసర్పం అకారణంగా, నిర్దాక్షిణ్యంగా తన నెప్పుడో కాటువేస్తుందనే భయం ఉంది ఆమెకు. కనపడని తన అంతరాత్మే తనకు శత్రువు. కాకపోతే దానికి అంత విషయ పరిజ్ఞానం ఎందుకు ఒంటపడుతుంది? విమర్శనాత్మకమైన దృష్టి ఎందుకు అలవడుతుంది?

"ఉప్పురంటూ ఉడిగం చెయ్యలేకపోతే చెప్పరాదు టే! ఎలాగో నేనే చేసు చద్దుమగా!" దీర్ఘరోగి తల్లి దీవెన ఇదే!

ఓరకంటచూసి తల తిప్పుకున్న సావిత్రి ముక్కు కొసమీద రాలి తళుక్కున మెరిసింది నీటి బిందువు. పొయ్యిలో సెగ చల్లారిపోతున్నది. ఏదో ధ్యాసలో తను మరిచిపోయిందనే అమ్మకు కోపం. కాని, అమ్మ ధ్యాస ఒక్క క్షణమైనా వాస్తవ స్థితిగతులవైపు తిప్పగల సామర్థ్యం, ధైర్యం తనకు లేవు.

మసి చేతులు పమిటె చెంగుకు తుడుచుకొని ఉప్మా ప్లేటు పుచ్చుకుని వచ్చిన సావిత్రికి తల్లి స్వరం సుత్తి దెబ్బలా వినిపించింది.

"కనపడుతూందా అది? ఎద్దులాగా ఎదిగి ఉంది. దాని పెళ్ళిమాట ఏమిటి?" అంటున్నది తండ్రితో.

"ఆఁ! ఏమన్నావు? ఇవ్వాళ రాజాగారితో మాట్లాడతాను."

"ఏమిటి మాట్లాడేది?"

"అదే, మనఅమ్మాయి పెళ్లి విషయం."

"రాజాగారితోనే! ఏమని?"

"అదే! వారి బావమరిది ఒక చిన్న సంస్థానానికి జమీందారు. చిన్నదేం ఖర్మ. బాగా పెద్దదే అనుకో!" చిన్న అన్న పొరపాటు సవరించుకుంటూ దాంబికంగా నవ్వాడు తండ్రి.

"అమ్మో! అలా చెప్పండి!" తల్లి నోటినిండా నవ్వుతూ బుగ్గన వేలేసుకుంది.

సావిత్రి చేతులు వణికాయి. ఉప్మాప్లేటు టేబుల్‌పై జారవిడిచి తొందరగా ఇవతలికి వచ్చేసింది.

"అమ్మాయి సిగ్గుపడుతున్నదా? హి...హి...హి..." వెనక వినవచ్చిన తండ్రి స్వరం, ఆ వెనువెంటనే, "అవునుగానీ, ఆ కుర్రాడికి ఎంతమంది అన్న దమ్ములు

**మనిషి కోరికలు మనస్తత్వం మీదకన్నా వాతావరణం మీద, పరిస్థితుల మీద అధికంగా ఆధారపడి ఉంటాయి. క్షుద్బాధా పీడితునికి తిండికిమించి కోరదగినది, కోరవలసినది ఉండదు. దుస్సహమైన బాధలు అనుభవించేవారు కేవలం ఆ బాధల నుంచి విముక్తి మాత్రమే కోరుకొంటారు. కనీసపు కోరికలు కూడా సాధారణంగా నెరవేరవు.**

లట?" అన్న ఉత్సుకత నిండిన తల్లి స్వరం విషపూరితాలై ధ్వనించాయి సావిత్రి కర్ణపుటాల్లో.

ఆమె కళ్ళనిండా కమ్ముకొన్న నీళ్ళు టపటప రాలి బుగ్గలమీద పడ్డాయి. "మోసం, అవమానం" అని అరుద్దామనుకుంది బిగ్గరగా సావిత్రి. కాని, పెదవి విడలేదు. అదే తనలో ఉన్న బలహీనత. కాదు, కాదు. ఆ ఇంట్లో అలవాటయిన బానిసత్వపు తత్త్వం.

పొయ్యి భగ్గున మండుతున్నది సావిత్రి గుండెలా. మంట ఎదురుగా కూర్చుంది చూస్తూ సావిత్రి. తను చచ్చిపోతే ఈ మంటల్లో వేసి కాల్చేస్తారు. దానితోనే తనలోని ఆవేదన, సంఘర్షణ అన్నీకాలి మసిఅయిపోతాయి! కాని, ఆ శుభఘడియ రావడానికి కూడా అదృష్టం ఉండాలి. అయినా ఆ అనంతప్రభువు సంకల్పానుసారి ఆయిన సృష్టిని కాని వీలయు యాత్రలో శుభాశుభాలు నిర్ణయించేందుకు తనెవరు?

"అయ్యో! అయ్యో! నెగంతా 'అలా పోగొడతా వెందుకే? నీ కేం పొయ్యేకాలం వచ్చింది?" తల్లి అరుపుతకు ఉలిక్కిపడి సావిత్రి పొయ్యిమీదికి ఎసరు కుండ ఎక్కించింది.

మృదువుగా మాట్లాడడం తల్లికి అలవాటు లేదు. సౌమ్యంగా మాట్లాడడం తండ్రికి తెలియదు. హుఁ... తనమీద వాళ్ళకు గంగాళమంత ప్రేమ ఉన్నా తుమ్మ దండుగ తన మనస్సు గుర్తించలేనప్పుడు.

అన్నయ్య మగవాడు. మగవాడుగా జన్మించడమే అతని అదృష్టం. ఈ పంకిల వాతావరణంనించి తప్పుకుని ఎప్పుడో వెళ్ళిపోయాడు. తన బ్రతుకుతెరువు తనే చూచుకున్నాడు. సంఘం ఆ అవకాశం ఇచ్చింది అతనికి. తనెక్కడికి పోగలదు? తన ఆశయాలను, స్వేచ్ఛను, తనలోని జీవశక్తిని ఎప్పుడోలేసి సమాధి చేశారు ఈ ఇంట్లో తలిదండ్రులు. చూస్తూ ఊరుకోక ఏం చెయ్యగలదు?

గడ్డిమొలక నాకరు పెంచాలా? ఉపేక్షిస్తేనే చాలు దుబ్బుగా పెరిగిపోతుంది. జన్మించడానికి, మరణించే దాకా జీవించడానికి అర్హతలే తెలియాలా?

పగటి కలలు కంటూ కట్టుకునేవాళ్ళ ప్రపంచం వైపు బిక్కుబిక్కుమంటూ చూస్తూ ఉండేది తను. అందులో తనకు ప్రవేశానుమతి లభించలేదు కనకనే ఒట్టి ప్రేక్షకురాలుగా మిగిలిపోయి, భ్రమలనుండి ఉద్భూతమయ్యే వ్యామోహం ప్రమాదకరమైన వ్యసనమని గుర్తించగలిగింది. అందుకే ఈనాడింత వేదన.

చదివితే విదేశీ చదువులు చదవాలి. వివాహాలమీద తిరగాలి. నేడో, రేపో జమీందార్లు కాబోతున్నారు. మరి అందాకా ఆగాలి. రాణివాసం చెయ్యాలి గుమ్మం దాటడానికి వీల్లేదు. ఇరుగు పొరుగువా రంతా అలగా జాతి వాళ్ళు. కాబోయే జమీందార్లు వాళ్ళతో మాట్లాడడం ఎంత నామర్దా! ఇదీ పరిస్థితి.

విజ్ఞాన వీథులంగుండా వేగంగా కదిలి ముందుకు వెళుతున్న ప్రపంచంలో తను ఎంత వెనక పడిపోయి ఉన్నదో ఊహాతీతమైన విషయం. ఎదరింటివారి కమల బి.ఇడి. ట్రెయినింగు పూర్తిచేసుకుని టీచరుగా ఉద్యోగం చేసుకుంటున్నది హాయిగా. తనకం టె రెండేళ్ళు చిన్నది. ఎప్పుడూ ఇటు రాదు. ఎందుకు వస్తారు? పిశాచాల వాసమైన ఈ కొంపలోకి ఎవరికి మాత్రం రావడానికి ఇష్టం ఉంటుంది? ఆ పక్కింటి వారమ్మాయి రాధ, తను ఒకే రోజు పుట్టారట! ఆవిడ ఇప్పుడు ముగ్గురు బిడ్డల తల్లి. భర్త ఇంజనీరు. నగరంలో ఉంటున్నది. అబ్బ! వీళ్ళందరికి ఎంత స్వేచ్ఛ! ఎంత స్వచ్ఛందత! వీథి గుమ్మంలో నిలుచుంటే బజారు వెంట వెడుతూ రాధ తనను జాలిగా చూస్తుంది. ఆ జాలి చూపులు తను భరించలేదు. అవి తనలోని అసహాయత ఎత్తిచూపి న్యూనపరిచినట్లు ఉంటాయి. కుంగిపోయి వెంటనే తలుపులు మూసుకుంటుంది.

ఓష్! ఎంత విసుగ్గా ఉందో! పిల్లి పుస్తకాల దొంతరను మళ్ళీ పడదోసింది. ఓహ్ ఎన్ని పుస్తకాలు! అవన్నీ కరిసే తన విలా కుంగదీస్తున్నాయి. రాజాగార్ల భవనాల నుండి చేతికిదొరికిన పుస్తకాల్లా తెచ్చి పడేస్తాడు తండ్రి. ఆయనకు వారి చెత్తడబ్బాల్లోని గడ్డిపోచ సంపాదించి పట్టుకురావడమన్నా మహదానందమే! ఆ విధంగా పోగయినవే ఈ ఉత్తమ గ్రంథాలు. ఇవన్నీ చదివేతను వాస్తవికతకు దగ్గిరగా రాగలిగింది. 'బహతా పానీ నిర్మల్' అంటాడొక కవి. చిన్నతనంలో బడిలో చదువుకున్న హిందీ భాషాజ్ఞానాన్ని ఈ పుస్తకాలతో ఇంకా వృద్ధి చేసుకోవడమే తను చేసిన తప్పిదం. "ప్రవహించే నీరు నిర్మలం" అని తన నుద్దేశించే హెచ్చరిస్తున్నాడా కవి. ఆ మాట తనను వెన్నంటి వేధిస్తూ ఉంటుందది అనుక్షణం.

అనంత సృష్టివికాసాన్ని వీక్షించే మహద్భాగ్యం నుండి వంచితులు కావద్దంటాడు కవి. యాత్రలు చెయ్యాలట. మనస్సు నిర్మలమవుతుందట. నాలుగు గోడల మధ్య జీవితం మురికిగుంటతో సమానమట. ఇందుకు తన జీవితమే ప్రత్యక్ష నిదర్శనం.

ఎంతో చదివి, చదివి జీర్ణించుకున్నదాని కొక రూపం నిర్మించుకోబోతే కన్నులముందు సాక్షాత్కరించేవి చవుడు రాలుతున్న నాలుగు గోడలే!

వర్షం నాలుగు చినుకులుపడి వెలిసింది. తడిసిన మట్టి సౌరభాన్ని ఆస్వాదిస్తున్నది జీవకోటి. సావిత్రి తన మనస్సునుండి వెలువడుతున్న దుర్గంధాన్ని భరించలేకపోతున్నది.

"మా అమ్మాయిపెళ్ళి పైనెలలో. జమీందారు గారి అబ్బాయికి ఇస్తున్నాం, తెలుసా? విదేశాలు వెళ్ళి చదువుకుని వచ్చాడు" అంటున్నది అమ్మ కూరగాయల అమ్మితో.

"ఈ రోజులలో ఇంకా జమీందారు లేడ ఉన్నారమ్మా?" అంది కూరగాయలఅమ్మి. ఆమే వయం,

**కె. విజయకుమారి**

# తిరిగి వెలిగించుకో!

## నూతలపాటి గంగాధరం

అంతటి సూర్యుడు ప్రకాశిస్తూండగా
ఇంతటి చిన్న మట్టిదివ్వె ఎందుకని
దుమ్ములో విసిరివేశా వప్పుడు!
చీకటిరాత్రిలో ఈ చిన్ని గొందిలో
ఎల్లా ప్రయాణిస్తావు మూర్ఖుడా,
మరల దానిని వెలిగించుకో ఇప్పుడు!

ఆకాశయానమే నిజమైన జీవితమనుకుని
హాయిగా నింగిలోనే తిరుగసాగి
భూమిమీద అడుగులు వేయడమే మరచి
పోయావు!
ఆర్ద్రత, అనురాగము కరుణ
అన్నీ ఇంకిపోయిన ఓ విజ్ఞానీ!
అవి కావాలని తిరిగి నేలమీదికి ఎందుకు
దిగావు?
కర్మ! కాలినడక నేర్పే పాఠశాలలో చేరు
మరల!

హృదయ రత్నదీపం పనికిరాదని
మైదుడు దీపాన్ని ఇంటికొప్పున పెట్టావు,
శాంతికాంతిని అదే ప్రసరిస్తుందని!
ఇంటికొప్పున దీపం ఇంటినే
దహించివేస్తూంది వింత జంతువా!
చెత్తబుట్టలో విసిరివేసిన రత్నదీపాన్ని
తిరిగి తెచ్చుకో త్వరగా!

నిశ్చలమైన నీటిలో ప్రతిఫలించే
నీడనే పట్టుకోవాలని నీటిని కలిచివేసి,
కలతచెంది పోయిన ఓ మానవుడా!
మరల గట్టున నిలుచుని నీడలోని
అందాన్ని చూచి ఆనందించడం నేర్చుకో!
ఆ ప్రతిఫలం నిజమైన ఫలాన్ని
అన్వేషించి అందుకోవడానికి యత్నించు!
ఆ అనంతమైన నిజంలో ఐక్యం
సాధించు! *

ప్రస్తుత కాలస్వభావానికి అనుగుణంగా మాట్లాడింది.

"నీ మొహం! ప్రభుత్వంవారు వాళ్ళ బిరుదులు తీసేశాలని వాళ్ళ గొప్పఆస్తులన్నీ ఎక్కడికి పోయాయే! అబ్బో! ఎంతెంతమంది రాజాలు ఉన్నారని!" అమ్మకు కూర గాయలమ్మికూడా ఒక రాణీలా కనిపిస్తూందో ఏమిటో ఖర్మ! పెంచిరుపెనుచ్చెళ్ళచాటున దాచుకుంటూ దీర్ఘంగా నిట్టూర్చింది సావిత్రి.

తన కొక భావి ఉందని, అది సుఖప్రదం కావడానికి అంతస్తుకుతగిన కొన్ని సదుపాయాలను, కనీసం అవ కాశాలను కలిగించడం తమ విధ్యుక్తధర్మమని గుర్తించే దెవరు ఈ ఇంట్లో?

కళ్ళకు కమ్మిన పొరలమధ్యనుండి చూస్తూ రంగు రంగుల ప్రపంచాన్ని నిర్మించుకోవడంలో నిమగ్నులై ఒక్క క్షణం కూడా ఇటుతలికి రారు తన జన్మకారకులు వాస్తవికతలోకి రావడమంటే వాళ్ళ సుందరస్వప్నసౌధ లన్నీ నేలమట్టం చేసుకోవడమేనాయె! ఎవరుమాత్రం స్వయంనిర్మితమైన కట్టడాలను కూల్చుకోడానికి ఇష్టపడతారు?

గుప్తంగా ఆవేదనను పదిలపరుచుకోడం ప్రమాదం. కాని, భావోద్వేగాన్ని బహిర్గతపరిచే వీలులేదు. అంతర్గ తర్కం రాపిడికి మనస్సుపూర్తిగా నలిగి పొడిగా రాలిపో తుందనీ, శూన్యమనస్కుడు వ్యర్థంగా, పూర్తిగా, నిశ్శ బ్దంగా నశించిపోతాడనీ తెలుసు. కాని, పెరిగిన వాతా వరణంవించి తనకు బాగా ఒంటబట్టినవి పిరికితనమూ, సంకోచమూను.

సావిత్రి మంచంమీద పడుండ వాల్చి చేతికి అందిన పుస్తకం ఒకటి తెరిచింది. ఇందులో ఇంకెన్ని నగ్నసత్యాలు పొందుపరచబడి ఉన్నాయో! అవన్నీ తన హృదయం లోనికి చొచ్చుకునిపోయి తనను అపహాస్యం పాలు చెయ్యవు కదా!

సావిత్రి చేతులు వణికాయి. చటుక్కున పుస్తకం జారి ఆమె హృదయంమీద పడి మూసుకుంది.

రవీంద్రనాథఠాకూర్ వ్రాసిన కథ 'కైలాస్ బాబు' ఆమె స్మృతిపథంలో పలయాలుగా తిరుగుతున్నది.

కుసుమకు, తనింట్లో తనకు తేడా ఏంలేదు. చివరికి కుసుమ జీవిత సమస్య ఎంత అందంగా ఆహ్లాదకరంగా పరిష్కారమయింది! అలాగే తనకు అవుతుందా? వెంటనే తన చెంపమీద కొట్టినట్లు చెబుతాడు మరొక రచయిత—"కథలో పరిష్కారం దొరికినంత తేలికగా వాస్తవ జీవితంలో దొరకదు" అని. చీకటి వెనకే వెన్నెలట. వెన్నెల తరవాత వచ్చేది మళ్ళీ చీకటేగా? తిరిగి అంతరించే వెన్నెల రాకపోతేనేం? అయ్యోరామ! ఏమిటీ విభిన్న భావసంఘర్షణ?

గోడను వేలాడుతున్న పటంలోని శ్రీరామునివైపు చూసింది సావిత్రి. రాముడు ఎంతచల్లగా నవ్వుతున్నాడు, శరణాగత వాత్సల్యమే రామమూర్తిగా ఘనీభవించినదా అన్నట్లు! కరుణార్ద్రమైన ఆ శ్రీరామప్రభువు సుందర నయనాలవైపు రోజు కొక్కసారి అయినా చూడకపోతే తనకి ఎప్పుడో పిచ్చెక్కి ఉండేది.

ఎరుపెక్కిన ఎర్రని మందారాలవంటి కనుగుడ్లు విశాలమైన రెప్పల చాటున చల్లగా దాచుకుంది సావిత్రి.

●　●　●　●

"ఇంకా కూర్చున్నావే? పెళ్ళిచూపులకి వస్తున్నారని తెలియదూ? లేచి తయారవు." తల్లి వచ్చి హెచ్చరిం చింది ఒక రోజున.

ఎన్ని రోజుల తరవాతో కాలంలో తారతమ్యం ఎరగని సావిత్రి చెప్పజాలదు. తల్లి కరుకు చూపులను తప్పించుకుని వంటింట్లోకి వచ్చింది వడివడిగా. పొయ్యి మండుతూ ఉంటుంది ఎప్పుడూ తన హృదయాన్ని దహించివేస్తున్న జ్వాలలా!

'నాలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న అగ్నిదేవుడా! నీకు తెలుసు నా గాథ అంతా! ఎన్నిసార్లు ఈ అవమానా లను సహించమంటావు? ఇలా ఎన్నిసార్లు తయారయి పూనుకోలేదు? దానికి తండ్రి సాకులు ఎంత చక్కగా వెదికి తేగలరో ఎరగనిదా? మొదటి అమోఘ మంత్రం ఆయనకే తీరుబడి చిక్కకపోవడం. రెండవది కొన్నాళ్ళు పోయాక వరునిలోగొప్ప అవలక్షణం ఒకటి అకస్మాత్తుగా బయటపడడం! తమనుతాము వంచించుకుని,ఎందుకు న న్నిలా అవమానిస్తారు వీళ్ళు?' బహిరంగంగా చెప్పా లనుకుని సావిత్రి విఫలురాలయింది.

'నిజంగా వీళ్ళు తన క్షేమాన్ని గురించే ఆరాటపడు తున్నారా? లేదు, లేదు, అంతా బూటకం. వాళ్ళ ఆడం బరాల ప్రదర్శనకు తనను వినియోగించుకోవాలనుకొం టున్నారు. వాళ్ళ పగటికలల అగ్నిహోత్రంలో తన బతుకు ఒక సమిధ!'

జడ చివరలు పొయ్యిలోపడి కాలుతూ ఉండేచూస్తూ ఊరుకుంది సావిత్రి.

"ఏమిటే, ఆ కారుకంపు? అయ్యో! అయ్యో! ఆ జడకి అలా నిప్పంటుకుంటే తెలియడంలే?"

తల్లి గద్దింపుతో ఉలిక్కిపడి సావిత్రి అరిచేతులతో నలిపి. నిప్పు ఆర్పుకుంది.

ఏ రాజాను గురించి ఇప్పుడు కలలు కంటున్నారో తన తల్లితండ్రులు!కాని, విచిత్రం. ఒక్కోసారి వాళ్ళకుదారిన పోయే దానయ్యకూడా రాజాధిరాజులాగే కనిపిస్తాడు. సావిత్రి తనలో తనే విరగబడి నవ్వుకుంది. వెంటనే విప రీతంగాఏడిచింది. బాహ్యంగా మౌనిలా యోగముద్రలో ఉండిపోయింది.

"సావిత్రీ! ఇంకాఅలాగేకూర్చున్నావా? వాళ్ళు వచ్చే శారు" అన్నాడు తండ్రి వచ్చి. వాళ్ళు ఎవరో తనకు చెప్పరు. వచ్చేశారట. ఈసారి వీళ్ళు ఇంటిదాకా వచ్చా రన్నమాట!

మౌనంగాలేచిముస్తాబయిందిసావిత్రి."అయిందా?" తల్లిప్రశ్నించింది. ఇల్లంతాలేనిపోని కోలాహలం వ్యాపింప జేసింది తల్లితండ్రులే. మౌనమే శరణ్యం సావిత్రికి.

వరునికి తల్లీతండ్రీ ఎవ్వరూ లేరట. ఒక ముసలి తాతను వెంటబెట్టుకొని వచ్చాడు. అతని కెదురుగా ఆసీనురాలవుతూసావిత్రి 'తనజీవితంలోనూ ఈ క్షణం ఉందా?' అనుకుంది. కాని, ఈ క్షణంలోని మహ త్తేమిటో ఆమె పూర్తిగా మరిచిపోయింది.

మన్మథుడులాటి ఆ అబ్బాయి తనను చూస్తున్న నిశితమైన చూపులు, ఆ చూపుల్లోని ఉద్రిక్తత, ఆత్రత, కొంచెం ఆనందం గమనించాలని కాకపోయినా గమనించినప్పుడు సావిత్రి తనలో తనునవ్వుకుంది.'ఇంకో క్షణంలో ఈముత్తువదిరిడబ్బు సంబంధమైన మమతలో

అనన్య సామాన్య
ప్రచారంగల
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర
వారపత్రిక

డాక్టర్ వృత్తి చేయండి!




ఇంట్లో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థనుంచి హోమియోపతిలో మూడు అత్యున్నతమైన డిగ్రీలు M.D.H., M.Sc. (Homoeo) Gold Medalist. పొందండి. పేరు, డబ్బు గడించండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE.
(M.A.P.) P.B. 89, Jullundur City.

పాదముల దురద
చర్మము దురద

మీ చర్మము యొక్క దురద, మంట మీకు పూర్తిగా అశాంతి కలిగించుచున్నదా? మీ చర్మము పగిలి, రక్తము కారుచున్నదా? పాదముల వేళ్ళసందున పగుళ్ళు ఏర్పడినవా? ఇట్టి పగుళ్ళు యింకనూ హెచ్చుచున్నవా? ఇట్టి చర్మ వ్యాధులను కలిగించు క్రిమి దేర్వేరు నామములలో వ్యవహరింప బడుచున్నది. మీ చర్మ వ్యాధులు పూర్తిగా తొలగుటకు అందుకు కారణభూతములైన క్రిమి సంతతిని నశింప చేయవలయును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో మొదటి పూతకే దురదతగ్గి, క్రములు నశించి చర్మము యథా ప్రకారముగా మృదువై శుభ్రపడును, నిక్సోడెర్మ్ (NIXODERM) జయప్రదముగా దురదను పోగొట్టి, కాళ్ళ పగుళ్ళు నయము చేయుటకు తోడ్పడి తదితర గజ్జి, మొటిమలు, చీడ, కురుపులు, తామర మొదలగు శారీరక చర్మ వ్యాధులనుగూడ నయము చేయును. మీకు పూర్తిగా గుణమునిచ్చి, సంతృప్తి పరచగల నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.




# సావిత్రి

పడిపోతావులే' అనుకుంది.

ఓహ్! తనలో ఎన్ని భావాలు! ఎన్ని సంచలనాలు! తన మనోగత ప్రపంచం అతి విస్తృతమైనది. అలాగ ఒక్కసారి లేచి అందరికీ అనర్గళంగా చెప్పేస్తే... కాని, ముడతలు పడి పీక్కుపోయిన వదనంనుండి వెలువడుతున్న ముసలివాడి కూరుకుపోయిన చూపులు, కుర్రవాడి తేనెసోనల్లాటి వాలుచూపులు, ఏవో పారం వేసిక తండ్రి చంచలదృక్కులు, తిరిగి చూడక పోయినా తనను వెంటాడుతూనే ఉండే కరుకుల్లాటి తల్లి కటాక్ష వీక్షణాలు—అబ్బబ్బ! తనను పరివేష్టించి ఎన్ని చూపులు! సావిత్రి బెదిరిపోయింది.

• • •

"నువ్వు ఆనాడు అలా బెదిరిపోయావు కనకే ఈనాడు నా అర్ధాంగివి కాగలిగావు. నువ్వు ఉత్త పిరికిదానివని నిర్ధారణఅయిన పిమ్మటనే నిన్ను పెళ్ళాడడానికి అంగీకరించాను, సావిత్రీ!" అన్నాడు మొదటి రాత్రి వ్యంగ్య పూరితంగా నవ్వుతూ గణపతి.

సావిత్రి సిగ్గుతెరల చాటునుండి తలఎత్తి చూసింది, తమ ద్వారా ఒక నూతనవ్యక్తి సమక్షంలో ఉంది. ఈ నాలుగుగోడల బందిఖానానుండి తనకు విముక్తి చెయ్య వచ్చిన పుణ్యాత్ముడితడు. అతని మధురజీవితంలోకి తన నాహ్వానించి, అతని ఉజ్జ్వలభవిష్యత్తులోకి తన బతుకు బాట మలువుతిప్పుకున్న కరుణామూర్తి. ఓహో! ఏమంటున్నారు? తను పిరికిదని కదూ! నవ్వుతున్నారు. నవ్వనీ! ఆ నవ్వులో వెరిగేవెన్నెల తనను చూడనీ! ఆ ప్రేమ మూర్తి పాదాల చెంత తనను అర్పించుకునే తరుణం ఇది. సర్వార్పణలోని అద్భుతానందాన్ని, సాహచర్యంలోని బలిమిని అనుభవించి, ఆశ్రయించి గమ్యంవైపు తొలి అడుగు వెయ్యబోతున్నది.

"సావిత్రీ! ఇలా మూంగిలా మాట్లాడవు కనకే నువ్వు నా కెంతో నచ్చావు." గణపతి మరింత సమీపంగా వచ్చి నిల్చుని అన్నాడు.

'నాలోని భావాలకు ఒక స్వరూపాన్నిచ్చారు. నా జీవన యాత్రకొక లక్ష్యం ఏర్పరిచారు. అనుభూతులను, ఆలాపనలను రేపారు. నాలో నవజీవచైతన్యాన్ని కలిగించారు. ఏనాడో మూగపోయిన ఈ మానస తంత్రులను సవరించి మీటువలిసింది కూడా మీరే!' అధరాలను దాటి రాలేని పలుకులు సావిత్రి అంతరంగంలో ప్రతిధ్వనించాయి.

"జీవితం మీద నా కో నిశ్చితాభిప్రాయం లేదు. ఆనందం అవధులు లేనిది. ఎవడికెంత అందితే అంత అదృష్టం వాడిది. ఒకడి అదృష్టాన్ని మరొకడు మీద పడి లాక్కున్నా తప్పులేదు. అది వాడి సామర్థ్యానికి గీటురాయి. ఏదోరకంగా కోరుకున్న ఆనందం లభించాలి. మార్గాలన్నీ అనుసరణ యోగ్యమైనవే నంటాను. సామ్రాజ్యం పాలించి అధికారం చలాయించడంలో నాకో విచిత్రమైన ఆనందానుభూతి ఉంది. కాని సామ్రాజ్యం లేదు. కనీసం నా పాలనలో ఉండి, నా అధికారమిపిన వల్లా ర్పగల ఇల్లాలు కావాలి. నా దృష్టిలో పెళ్ళాం అంటే కాలితో నలిపితే కిక్కురుమనకుండా నలగాలి." గణపతి

నిర్లక్ష్యంగా నవ్వాడు.

"నిరంకుశత్వ పరిపాలనలో ఎంత ఆనందం ఉందో ఎలా చెప్పడం?"

సావిత్రి ఉలిక్కిపడింది. లేడిపిల్లలా బెదురుతూ కళ్ళు పెద్దవిచేసి చూసింది.

"ఆ! అదీ! ఆ చూపులను అలానే ఉండనీ! మార్పు కోపోకు... ఏమంటున్నాను...ఆ! ఆ! స్వార్థంలో వచ్చే ఆనందంఉంది, సావిత్రీ! ఓ యబ్బో! మానవుడెవడు ఇంత స్వల్ప వ్యవధిలో అనుభవించలేనని సౌఖ్యా లను అనుభవించేశాను. కావాలంటే ఇంకా అనుభవిస్తాను. అందుకు బయట బోలెడు ప్రపంచం ఉంది. ఇంట్లో ఉండే ఆలివి నువ్వు. నేనుఅరిస్తే బెదిరిపోవాలి. కసిరితే దూరంగా పారిపోవాలి. ఆజ్ఞాపిస్తే వాళ్ళ దగ్గిరకి తెచ్చి అమర్చాలి అన్నీ. తన్నితే కిక్కురు మనకుండా పడాలి. నా అధీనంలో ఉన్నావు నువ్వు. హింసించి ఆనందించాలి నేను." వికటాట్టహాసం చేశాడు గణపతి. "సావిత్రీ! స్వార్థం లేనిదే పనులు జరగవు. మీ నాన్నవన్నీ కోతలని తెలుసు. ఒక్క పైసాకూడా ఇవ్వలే దని తెలుసు. అయినా నిన్ను పెళ్ళాడాను. ఎందుకు? అది కామదాహం తీర్చుకోడానికే. కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడడానికి ఎప్పుడూ వెరవను" అంటూ ముగిం చాడు క్రూరంగా చూస్తూ గణపతి.

అతని చూపుల వెనక నల్లని అంతర్యం మెల్లిగా కదులుతున్నది సావిత్రి కన్నుల ముందర. ఆమె చూసింది దీనంగా. అంతకుమించి కరుకుగా, కొరకొరగా చూడడమే తెలీదు ఆ కన్నులకు. కన్నీళ్ళు టపటప రాలాయి మూక హృదయ సంక్షోభాన్ని వెల్లడిస్తూ.

"అదీ! అలా ఏడుస్తూంటే మరీ ఆనందిస్తాను. నిత్యం నీలో నువ్వు కుమిలి, కుమిలి ఏడ్చే స్వేచ్ఛమాత్రం ఇస్తున్నాను." అతడు నవ్వుకుంటూ నిర్లక్ష్యంగా వెళ్ళి మంచంమీద ముసుగుతన్ని పడుకున్నాడు.

సావిత్రి కాల్పనిక జగత్తు భళ్ళున బద్దలయింది. 'తగుదునమ్మా' అని తను భావికి పునాదులు తవ్వుకో బోయింది. హా! తనకా విముక్తి! ఒక జైల్లోనుండి మరో జైల్లోనికి మారబోయే ఖైదీయే తను! స్వేచ్ఛట, స్వేచ్ఛ! అందరూ కలిసి తనకు ఎంత చక్కని స్వేచ్ఛ ధారాదత్తం చేశారు! నిలువెత్తున దొంతరలుగా పేర్చిన పుస్తకాలు కసిగా నవ్వుతున్నాయి. నీ స్వేచ్ఛకు సరిఅయిన నిర్వచనం మేం చెప్పగలం అంటున్నాయి. ఎందు కివన్నీ తను చదవాలి? మానవునిలోని దానవుణ్ణి పోల్చుకోడానికా? వ్రక్కలయిన హృదయాన్ని పదిలపరుచుకోడానికేనా? ఎందుకు మొరటుగా జీవించాలి? ఈ కాస్త ప్రాణాన్ని హరీ అనిపించడం చేతకాకనేనా?'

సావిత్రి తలఎత్తింది. ఎర్రబడిన కళ్ళతో పైకి నిశితంగా చూసింది.

'భగవంతుడా! అంతరించిన ఆశలను చిగురింపజేసి, తిరిగి వాటిని నిరాశలుగా మార్చి, వడ్డించిన విస్తరిలో కాలకూట విషాన్ని కుమ్మరించి నన్నిలా వేధించడమే న్యాయంగా తోచిందా? బతుకును ఖూనీ చేసుకుని జీవచ్ఛవంలా జీవించడమే ధైర్యమా, మానవధర్మమా? కాదు. చావంటే భీతి, బతుకుమీద తీపి ఆశయా అనే ముసుగును మీదకు లాక్కుంటాయి. ప్రభూ! వ్యర్థ మైన ఓర్మిని ప్రదర్శించలేను. క్షమించు.'

సావిత్రి పెదవులపై వ్యథాభరితమైన చిరునవ్వు వెలిసింది. మూసిన కనురెప్పలను తోసుకుని గంగా స్రవంతిలా ప్రవహిస్తున్న అశ్రుధారలతో ఒక్కటొక్క టిగా ఆశలు, భావాలు, వ్యథలు, వేదనలు, వాంఛలు జారిపోతున్నాయి.



మమకార ఊహల మాల ఫొటో—బ్రహ్మదేవ్ (డెహ్రాడూన్)

సావిత్రి పరుగున వెళ్ళి బీరువాను కౌగిలించుకుంది. తొందర తొందరగా చెయ్యెత్తి గోడమీద తడుమ సాగింది.

ఆయాసం, ఆవేశం సావిత్రిని ఉక్కిరి బిక్కిరి చేశాయి. ఉత్సాహంతో ఒళ్ళు జలదరించింది. సంకెళ్ళు తెంచుకోవడం ఒక్కటే ఆమె మనోనేత్రానికి గోచరిస్తున్న లక్ష్యబిందువు!

ఆకస్మికంగా గది అంతా అంధకారం నిండిపోవడంతో తుళ్ళిపడి లేచాడు గణపతి. "సావిత్రీ! సావిత్రీ!" అతని అరుపుల్లో కరెంటు ఫ్యూజు లాగి కెవ్వున అరిచిన సావిత్రి అరుపు విలీనమయింది! గణపతి మంచం దూకి చీకట్లో పరిగెత్తాడు అరుపు వినవచ్చిన దిక్కుగా. ★